



TELANGANA RISING 2047

T-SAT టైమ్స్
E-Magazine from T-SAT NETWORK

డిసెంబర్ 2025

Vol. VIII, Issue 04








క్యూర్, ప్యూర్, రేర్ రీజియన్లుగా తెలంగాణ ప్రగతి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




ఉద్యమ స్ఫూర్తికి ఉస్మానియా యూనివర్సిటీ ప్రతీక: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

JOB VACANCY

టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్ళీ
మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

టైమ్స్
E-Magazine from T-SAT NETWORK
ఇ-మ్యాగజైన్



TSAT.TV
NOVEMBER 2025
Vol. VIII, Issue 04
http:softnet.telangana.gov.in



శక్తి వనరులను పునరుత్పాదక శక్తితో మాత్రమే భర్తీ చేయగలం. అందుకు శక్తిని పరిరక్షించుకోవడం తప్ప మరో మార్గం లేదు. భవిష్యత్ వినియోగం కోసం శక్తిని ఆదా చేయడం, సమర్థవంతంగా ఉపయోగించడం చేయాలి. అతిగా వినియోగిస్తే పర్యావరణం దెబ్బ తింటుంది. మానవ మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. ఎందుకంటే శిలాజ ఇంధనాలు, ముడి చమురు, బొగ్గు, సహజ వాయువు మొదలైనవి రోజువారీ జీవితంలో ఉపయోగించడానికి తగినంత శక్తిని ఉత్పత్తి చేస్తాయి, కానీ రోజురోజుకూ దాని డిమాండ్లు పెరగడం వల్ల సహజ వనరులు తగ్గుతాయి. సాంప్రదాయ శక్తి వనరులు బొగ్గు, పెట్రోలియం ఉత్పత్తులు మరియు పరిమిత పరిమాణంలో అణుశక్తిని కలిగి ఉంటాయి. ప్రపంచ శక్తి పరిరక్షణ దినోత్సవం సాంప్రదాయేతర వనరుల ద్వారా శక్తి ఉత్పత్తి వైపు నిర్ణయాధికారుల దృష్టిని ఆకర్షిస్తుంది. బయోమాస్, బయోడీజిల్, బయోగ్యాస్, పవన, జలవిద్యుత్, టైడల్, సౌరశక్తి, అణు విలీనం వంటి సాంప్రదాయేతర శక్తి వనరులు కార్బన్-న్యూట్రల్ శక్తి యొక్క భవిష్యత్తుగా ఉండే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఏటా డిసెంబరు 14న జరుపుకునే "ప్రపంచ శక్తి పరిరక్షణ దినోత్సవం" సందర్భంగా ఇంధన పొదుపుకు ప్రతిజ్ఞ చేద్దాం. ఉజ్వలమైన రేపటి కోసం ఈరోజే శక్తిని ఆదా చేద్దాం!

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- క్యూర్, ప్యూర్, రేర్ రీజియన్లుగా తెలంగాణ ప్రగతి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఉద్యమ స్ఫూర్తికి ఉస్మానియా యూనివర్సిటీ ప్రతీక: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తెలంగాణ పాఠశాల విద్యాశాఖ "సమగ్ర విద్య" ప్రత్యక్ష కార్యక్రమాలు
- ఉపాధ్యాయ అర్హత పరీక్షలపై టి-సాట్ అవగాహన తరగతులు
- పోటీ పరీక్షలన్నింటికి సరిపోయేలా "జనరల్ స్టడీస్ ఫర్ ఆల్" కంటెంట్
- ఐబిపిఎస్ గ్రామీణ బ్యాంకు ఉద్యోగాలు: టి-సాట్ గైడెన్స్ పాఠాలు
- కరెంట్ అఫైర్స్: నవంబర్ 2025 – తెలంగాణ అంశాలు
- నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం
- ఆరోగ్యమిత్ర: డయాబెటిస్ వ్యాధిగ్రస్తులలో కిడ్నీల పరిరక్షణ
- ప్రాథమిక దశలోనే పిల్లల భావోద్వేగాలను నియంత్రించాలి: సైకాలజిస్ట్
- రైతుమిత్ర: యాసంగి నూనె గింజ పంటలు - ఎరువుల యాజమాన్యం
- వచ్చే వారం టి-సాట్ ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాల సమాచారం


## క్యూర్, ప్యూర్, రేర్ రీజియన్లుగా తెలంగాణ ప్రగతి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకునేలా కృషి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రెండురోజుల పాటు నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రారంభ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల మధ్య సమతుల అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్, అనే ప్రత్యేకమైన మూడు-జోన్ల అభివృద్ధి నమూనాను ప్రతిపాదించామని తెలిపారు. చైనాలోని వాంగ్ డాంగ్ ప్రావిన్స్‌ను ఆదర్శంగా తీసుకుని తెలంగాణ రైజింగ్-2047 విజన్ రూపొందించామని అన్నారు. 2047 నాటికి దేశ జీడీపీని 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సమ్మిట్ ను ప్రారంభించిన

### IBPS

ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పెర్సనల్ సెలెక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గ్రామీణ బ్యాంకుల ఉద్యోగాలకు నోటిఫికేషన్

Continued on page 06

### TGTET

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్షలు 2026 జనవరి మూడవ తేదీ నుంచి ముప్పైఒకటి వరకు నిర్వహించబడుతున్న

Continued on page 03

### GENREAL STUDIES

ప్రభుత్వాలు ప్రకటించే ఎలాంటి ఉద్యోగ పోటీ పరీక్షకైనా నిరుద్యోగ అభ్యర్థులు తప్పనిసరిగా సన్నద్ధం అవుతూ ఉంటారు. అలాంటి పోటీ

Continued on page 05

### AROGYAMITHRA

డయాబెటిస్ తో బాధపడుతున్న ప్రతీ ముగ్గురిలో ఒకరికి కిడ్నీ సమస్య వచ్చే అవకాశం ఉందని సీనియర్ కన్సల్టెంట్

Continued on page 09

### RAITHUMITHRA

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈసిసిఈ డే నవంబర్ మాసం ఓరియంటేషన్ కార్యక్రమం

Continued on page 11

SUBSCRIBE NOW



Continuation...

గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047లో తెలంగాణ రైజింగ్ ఓ భాగమని, తెలంగాణ అభివృద్ధి, ప్రగతి దేశానికే ఆదర్శమని పేర్కొన్నారు. సమ్మిట్ లో వివిధ అంశాలపై నోబెల్ బహుమతి గ్రహీత అభిజిత్ బెనర్జీ, ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ సీఈఓ ఎరిక్ స్వైడర్, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సీఈఓ జెరెమీ జుర్గెన్స్, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, బయోకాన్ చీఫ్ కిరణ్ మజుందార్ షా, కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డీ.శ్రీధర్ బాబు ఇతరులు ప్రసంగించారు

## ఉద్యమ స్ఫూర్తికి ఉస్మానియా యూనివర్సిటీ ప్రతీక: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి, ఉద్యమ స్ఫూర్తికి ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రతీక అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఉస్మానియాలో కొత్తగా నిర్మించిన హాస్టల్ భవనాలను ప్రారంభించిన సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఆశిస్తున్నామని అన్నారు. 1938లో సాయుధ రైతాంగ పోరాటం నుంచి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు, యూనివర్సిటీ ప్రతి సమస్యకూ చర్చా వేదికగా నిలిచిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. పేదరికాన్ని, అందరి తలరాతలను మార్చేది విద్య ఒక్కటేనని, యువత దేశ భవిష్యత్తుకు కీలకమని, 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారు ఉన్న దేశంలో యువ నాయకత్వం అవసరమని ముఖ్యమంత్రి చెప్పారు. కార్యక్రమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పోరేషన్ చైర్మన్, యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## చరిత్రలో ఈ రోజు డిసెంబర్ 08

- భారతదేశపు మొదటి జలాంతర్గామి, ఐ.ఎన్.ఎస్.కాల్వరి, నౌకాదళప్రవేశం చేసింది – 1967
- ఉదయ్ శంకర్ (డాన్సర్) జయంతి – 1900
- బాల్ కృష్ణ శర్మ నవీన్ (కవి, రాజకీయవేత్త, జర్నలిస్ట్) జయంతి – 1897
- ఇంతియాజ్ అలీ ఖాన్ అర్షి (కవి) జయంతి – 1905
- ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు, నేదునూరి కృష్ణమూర్తి మరణం – 2014
- ప్రముఖ హిందీ సినిమా నటుడు ధర్మేంద్ర పుట్టినరోజు – 1935
- భారతీయ సినిమా నటి షర్మిలా టాగోర్ పుట్టినరోజు – 1944

"పుస్తకం గొప్పతనం అందులో ఉన్న విషయం మీద ఆధారపడదు, అది మనకు అందించే ప్రేరణపై ఆధారపడి ఉంటుంది" - గాంధీజీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సమగ్ర విద్య కార్యక్రమాలు



పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో టి-సాట్ వేదికగా జరుగుతున్న ప్రత్యక్ష ప్రసారాలలో భాగంగా సమగ్ర విద్యా కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం తొమ్మిదవ తరగతి హిందీ పాఠ్యాంశాల సమగ్ర అవలోకనం గురించి ఎస్సీఈఆర్టీ ఫ్యాకల్టీస్ డా. దుర్గేష్ నందిని, మిర్జా సర్దార్ బేగ్, మహమ్మద్ షరీఫ్ అహ్మద్ లు వివరించారు. మంగళవారం నాడు సైబర్ సేఫ్టీ అంటే ఏమిటి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఎన్. కళ్యాణి రెడ్డి, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సభ్యులు, డిఎస్పీలు కెవిఎమ్. ప్రసాద్, ఎన్. వాసు, ఇనస్పెక్టర్ బి. రమేష్, ఇండియన్ సర్వీసెస్ ఎథికల్ హ్యాకర్ ఫౌండర్ సాయి సతీష్ వివరించారు. బుధవారం పదవ తరగతి జీవశాస్త్రానికి సంబంధించిన ఎకాడమిక్ రీఇన్ఫోర్స్మెంట్ అంశంపై సమగ్ర అవగాహన కల్పించారు ఎస్సీఈఆర్టీ ఫ్యాకల్టీలు ఇడి. మధుసూధన రెడ్డి, మహమ్మద్ అక్బర్, కళ్యాణి. గురువారం ఎనిమిదవ తరగతికి చెందిన ఆంగ్ల పాఠ్యాంశాలోని వివిధ అంశాలను ఎలా అర్థం చేసుకోవాలో వివరించారు ఎస్సీఈఆర్టీ ఫ్యాకల్టీస్ ఆర్. మంగా రెడ్డి, ఎమ్. రోజా రాణి, ఆంథోనీ డిసౌజాలు.

## చరిత్రలో ఈ రోజు డిసెంబర్ 09

- అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం – 2003
- భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టినరోజు – 1946
- తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసే ప్రక్రియను ప్రారంభిస్తామని, ఎపి అసెంబ్లీలో తీర్మానాన్ని తరలించామని కేంద్రం ప్రకటించింది. టిఆర్ఎస్ చీఫ్ కెసిఆర్ తన 11 రోజుల నిరాహార దీక్షను విరమించుకున్నారు – 2009
- త్రిలోచన్ శాస్త్రి, (ప్రఖ్యాత కవి) మరణం - 2007

## ఉపాధ్యాయ అర్హత పరీక్షలపై టి-సాట్ అవగాహన తరగతులు




తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్షలు 2026 జనవరి మూడవ తేదీ నుంచి ముప్పైఒకటి వరకు నిర్వహించబడుతున్న సంగతి తెలిసిందే. ఔత్సాహిక అభ్యర్థులను దృష్టిలో పెట్టుకుని టి-సాట్ రూపొందించి ప్రసారం చేస్తున్న క్రిందటి వారం శిక్షణా తరగతులను విశ్లేషిద్దాం. ఇంగ్లీష్ పేపర్ 2 లో యాస్పెక్ట్స్ ఆఫ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్, నేచర్ అండ్ ఇంపార్టెన్స్ ఆఫ్ ఇంగ్లీష్, పార్ట్స్ ఆఫ్ స్పీచ్, కంజంక్షన్స్ అంశాలను నిపుణులు వివరించగా, ఫిజిక్స్ పేపర్ 2లో మ్యాగ్నటిజమ్, వేవ్స్, లైట్, ప్రోపర్టీస్ ఆఫ్ లైట్. మెకానిక్స్ వంటి పాఠాలను వివరించారు. శిశువికాసాభివృద్ధి పాఠ్యాంశంలో లెర్నింగ్ థియరీస్, కాన్సెప్ట్స్ ఫార్మేషన్, మెమొరీ-ఫర్గెట్, ఆర్టీఐ యాక్ట్స్ ను వివరించగా, తెలుగు పేపర్ 2లో భాగంగా భాషాభాగాలు, అలంకారాలు, అర్థపరిణామం, సామెతలు, సమాసాలు, వాక్యాలు మొదలైన పాఠ్యాంశాలను సమగ్రంగా నిపుణులు బోధించారు.

"చెయ్యాలి కాబట్టి చేయాలనే కంటే ఇష్టపడి చేసే పని వల్ల మనసుకు ఆనందం కలుగుతుంది" - రూజ్‌వెల్ట్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# TGTET


| |
|---|
| TG TET 2026 - PAPER-1 \| English - Reading Comprehension & Correction of Sentences \| T-SAT |
| TG TET 2026 - PAPER-2 \| Physics - Earth Magnetism \| T-SAT |
| TG TET 2026 - PAPER-1&2 \| Child Development Pedagogy - Mental Health \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు - సంధులు (పార్ట్ -2) \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| English - Aspects Of English Language \| T-SAT |
| TG TET 2026 - PAPER-2 \| Physics - Magnetism \| T-SAT |
| TG TET 2026 - PAPER-1&2 \| Child Development Pedagogy - Learning Theories Trail And Error Method |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు - భాష భాగాలు (పార్ట్-1) \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| English - Nature & Importance of English \| T-SAT |
| TG TET 2026 - PAPER-2 \| Physics - Waves - Sound \| T-SAT |
| TG TET 2026 - PAPER-1&2 \| Child Development Pedagogy - Learning Theories - Gestalt Theory \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు - భాష భాగాలు (పార్ట్-2) \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| English - Pedagogy - Development Of Language Skills \| T-SAT |
| TG TET 2026 - PAPER-2 \| Physics - Ultra Sound, Doppler Effect \| T-SAT |
| TG TET 2026 - PAPER-1&2 \| Child Development Pedagogy - Learning Theories - Social Learning Siddantam |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు - అలంకారాలు \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| English - Parts of Speech (Part-1) \| T-SAT |
| TG TET 2026 - PAPER-2 \| Physics - Light \| T-SAT |
| TG TET 2026 - PAPER-1&2 \| Child Development Pedagogy - Experimental Learning \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు - అర్థవిపరిణామం, సామెతలు \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| English - Parts of Speech (Part-2) \| T-SAT |
| TG TET 2026 - PAPER-2 \| Physics - Properties of Light \| T-SAT |
| TG TET 2026 - PAPER-1&2 \| Child Development Pedagogy - Concept Formation, Memory \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు - సమాసాలు \| T-SAT |

“గొప్ప ఆరోగ్య రహస్యం ఏమిటంటే ఆనందంగా పనిచేయడమే” - సరోజినీ నాయుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

| |
|---|
| TG TET 2026 - PAPER-1 \| English - Parts of Speech (Part-3) \| T-SAT |
| TG TET 2026 - PAPER-2 \| Physics - Mechanics (యాంత్రికశాస్త్రం) \| T-SAT |
| TG TET 2026 - PAPER-1&2 \| Child Development Pedagogy : Memory - Forget \| T-SAT |
| TG TET 2026 - PAPER - II \| తెలుగు - వాక్యాలు \| T-SAT |

## పోటీ పరీక్షలన్నింటికి సరిపోయేలా "జనరల్ స్టడీస్ ఫర్ ఆల్" కంటెంట్




ప్రభుత్వాలు ప్రకటించే ఎలాంటి ఉద్యోగ పోటీ పరీక్షకైనా నిరుద్యోగ అభ్యర్థులు తప్పనిసరిగా సన్నద్ధం అవుతూ ఉంటారు. అలాంటి పోటీ పరీక్షలన్నింటికీ కలిపి ఒకేచోట అభ్యర్థులు వీక్షించేలా టి-సాట్ నిపుణుల ఆధ్వర్యంలో అవగాహనా తరగతులను రూపొందించి ప్రసారం చేస్తోంది. ఆరు వందలకు పైగా రూపొందించిన అవగాహన కార్యక్రమాలు ప్రతీ రోజు నిపుణ, విద్య ఛానళ్ళలో నిరుద్యోగ యువతకు వీలైన సమయంలో ప్రసారం చేస్తోంది టి-సాట్. గతవారం ప్రసారమైన గైడెన్స్ క్లాసులలో సామాజిక వెలి సబ్జెక్టులో భాగంగా ట్రైబ్స్, చిల్డ్రన్, దివ్యాంగులు, వృద్ధులు మొదలైనవి ప్రసారం అయినాయి. టిజి హిస్టరీలో నిజాం రాజ్యం, అర్యసమాజ్, తెలంగాణాలో దలిత ఉద్యమం, గ్రంధాలయ ఉద్యమాలు ప్రసారం అయినాయి. ఇండియన్ జాగ్రఫీలో ఫారెస్ట్, ప్రోజెక్ట్స్, సాయిల్స్ పాఠాలను నిపుణులు వివరించారు. ఇండియన్ ఎకానమీలో అగ్రికల్చర్ సెక్టార్, భారతదేశ జనాభా, ద్రవ్యోల్బణం వంటి పాఠాలను బోధించారు.

## GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Social Exclusion - ట్రాన్స్ జెండర్ సమస్యలు \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana History (Ancient) - కుతుబ్ షాహీలు - సర్వాయి పాపన్న గౌడ్ \|\| General Studies for All CE |
| Indian Geography- Indian Climate (భారతదేశ శీతోష్ణస్థితి) (Part-2) \|\| GS for ALL \|\| T-SAT |
| Indian Economy - Agriculture Sector (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Geography- Indian Climate (భారతదేశ శీతోష్ణస్థితి) (Part-3) \|\| General Studies for All CE |
| Indian Economy - Agriculture Sector (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Social Exclusion - Tribes (తెగలు) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana History (Modern) - నిజాం రాజ్యం (పార్ట్-1) \| General Studies for All CE \| T-SAT |
| Telangana History (Modern) - నిజాం రాజ్యం (పార్ట్-2) \| General Studies for All CE \| T-SAT |
| Social Exclusion - Children (Part - 1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian Geography - Forest (అడవులు)(Part-1) \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Indian Economy - Bharatadesha Janabha (Part-1) (భారతదేశ జనాభా) \| General Studies for All CE \| T-SAT |
| Social Exclusion - Children (Part - 2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana History (Modern) - నిజాం రాజ్యం (పార్ట్-3) \| General Studies for All CE \| T-SAT |

"సంజాయిషీలు ఇచ్చుకుంటూ పోతే సమయం వృథాయే. తెలిసిన వాళ్లకది అవసరం లేదు, తెలియని వాళ్లకి చెప్పనవసరం లేదు" - జార్జ్ బెర్నార్డ్ షా

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

| |
|---|
| Indian Geography - Forest (అడవులు) (Part-2) \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Indian Economy - Bharatadesha Janabha (Part-2) (భారతదేశ జనాభా) \| General Studies for All CE \| T-SAT |
| Social Exclusion - Disabled (దివ్యాంగులు) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana History (Modern) - నిజాం రాజ్యం (పార్ట్-4) \| General Studies for All Cmpetitive Exams |
| Indian Geography - Forest (అడవులు) (Part-3) \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Indian Economy - Bhaaratha Aarthika Vyavastha - Dravyam (Money) \| General Studies for All Comp Exams |
| Social Exclusion - Old Aged (వృద్ధులు) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana History (Modern) - ఆర్యసమాజ్ (Aryasamaj)\| General Studies for All CE \| T-SAT |
| Indian Geography - Projects (ప్రాజెక్టులు) (Part-1) \|\| General Studies for All Competitive Exams |
| Indian Economy - ద్రవ్యోల్బణం (Inflation) (Part-1) \| General Studies for All Competitive Exams |
| Indian Geography - Projects (ప్రాజెక్టులు) (Part-2) \|\| General Studies for All Competitive Exams |
| Indian Economy - ద్రవ్యోల్బణం (Inflation) (Part-2) \| General Studies for All Competitive Exams |
| Social Exclusion - జోగిని / దేవదాసి (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana History (Modern) - తెలంగాణలో దళిత ఉద్యమం \| General Studies for All CE \| T-SAT |

## ఐబిపిఎస్ గ్రామీణ బ్యాంకు ఉద్యోగాలు: టి-సాట్ గైడెన్స్ పాఠాలు



ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పెర్సనల్ సెలెక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గ్రామీణ బ్యాంకుల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదలయిన నాటినుంచి టి-సాట్ సిలబస్ ఆధారంగా శిక్షణా కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేస్తోంది. ఔత్సాహిక అభ్యర్థుల ఆదరణకు నోచుకుంటున్న టి-సాట్ ప్రసారాలలో గతవారం క్లాసులను పరిశీలిద్దాం. ఉదయం ఏడు నుంచి తొమ్మిది గంటల వరకు విద్య, సాయంత్రం ఏడు నుండి తొమ్మిది గంటల వరకు నిపుణ ఛానళ్ళలో ప్రసారమైన క్లాసులలో ప్రధానంగా క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో సింపుల్ ఇంటరెస్ట్, కాంపౌండ్ ఇంటరెస్ట్, ఏవరేజెస్, నంబర్ సిస్టమ్ అంశాలను ప్రశ్నా జవాబుల పద్ధతిలో నిపుణులు వివరించారు. బ్యాంకింగ్ ఎవేర్నెస్ లో భాగంగా కేపిటల్ మార్కెట్, స్టాక్ మార్కెట్ టెర్మినాలజీ, కంప్యూటర్ నాలెడ్జ్ లో ఎమ్ఎస్ ఆఫీస్, ఎక్సెల్, డాటాబేస్ బేసిక్స్ మొదలైన పాఠాలను బోధించారు.

## IBPS

| |
|---|
| IBPS Crash Course - Quantitative Aptitude - Pipes and Cisterns \| T-SAT |
| IBPS Crash Course - Banking Awareness - Indian Financial System \| T-SAT |

"మీ హృదయంలో ఒక్కసారి అసూయకి తావిచ్చారంటే అది మీకు తెలియకుండానే పెరిగి మిమ్మల్ని కృంగదీస్తుంది" - డి. సివింజ్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

| |
|---|
| IBPS Crash Course - Quantitative Aptitude - Simple Interest \| T-SAT |
| IBPS Crash Course - Banking Awareness - Capital Market & Other Stock Exchanges \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Compound Interest \| T-SAT |
| IBPS Crash Course - Financial Awareness - Stock Market Terminology (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Averages \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - MS Office - MS Word \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Ms Office - Ms Exce \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Time & Distance \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Number System (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Basics of Hardware & Software \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Number System (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - Computer Knowledge - Database Basics \| T-SAT |

## కరెంట్ అఫైర్స్: నవంబర్ 2025 – తెలంగాణ అంశాలు




టి-సాట్ నెట్వర్క్ కరెంట్ అఫైర్స్ కార్యక్రమాలలో ప్రాంతీయ అంశాలు, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, ఇక్కడ జరిగిన ముఖ్య సంఘటనల్ని సైతం అందిస్తుంది. రాష్ట్రం అనేక రంగాల్లో తనదైన శైలిలో రాణిస్తూ రికార్డులు సృష్టిస్తుంది, అలా ధాన్యం దిగుబడిలో తెలంగాణ రికార్డు ఇందులో తెలుసుకోవచ్చు. అలాగే 27 పురపాలికలు కలిసి పోవడంతో హైదరాబాద్ దేశంలోనే అతిపెద్ద నగరంగా ఆవిర్భవించబోతున్న అంశాలు, భారత్ ఫ్యూచర్ సిటీ పేరుతో అభివృద్ధిని పరుగులు పెట్టించే విధంగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, వివిధ సంస్థల ఒప్పందాలు, ఏర్పాట్లు వంటి అంశాలతో పాటు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించిన సమాచారం వీటి ద్వారా తెలుసుకోవచ్చు.

## నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం

### ఉద్యోగాలు :

- నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ లో ఎగ్జిక్యూటివ్ పోస్టులు
- పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో కంపెనీ సెక్రటరీ ప్రొఫెషనల్ పోస్టులు
- భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ లో సీనియర్ అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టులు


All Rights Reserved. Copyright ©2019 by SoFTNET
Continuation...

# నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం

## ఉద్యోగాలు :

- బ్యాంక్ ఆఫ్ బరోడాలో అప్రెంటిస్ పోస్టులు
- మినీరత్న కంపెనీ బామర్ లారీ అండ్ కంపెనీ లిమిటెడ్ లో అసిస్టెంట్ మేనేజర్, జూనియర్ ఆఫీసర్, డిప్యూటీ మేనేజర్ తదితర పోస్టులు
- కొట్టాయం – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో డిప్యూటీ రిజిస్ట్రార్, జేఈ, ఎంటీఎస్ తదితర పోస్టులు
- న్యూఢిల్లీ – డా.బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ అసిస్టెంట్ లైబ్రేరియన్ తదితర పోస్టులు ఇండియా ఆప్టేల్ లిమిటెడ్ లో ప్రాజెక్ట్ టెక్నీషియన్ పోస్టులు
- సీఎస్ఐఆర్ – ఇన్స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ బయోరిసోర్స్ టెక్నాలజీలో టెక్నికల్ అసిస్టెంట్, టెక్నీషియన్ పోస్టులు
- సీఎస్ఐఆర్ – అడ్వాన్స్డ్ మెటీరియల్స్ అండ్ ప్రాసెస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో టెక్నికల్ అసిస్టెంట్, టెక్నీషియన్ పోస్టులు
- గెయిల్ ఇండియా లిమిటెడ్(సెయిల్)లో స్పెషల్ రిక్రూట్ మెంట్ పోస్టులు
- న్యూఢిల్లీ – ది ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టులు
- భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ లో ఇంజినీరింగ్ అసిస్టెంట్ ట్రెయినీ, టెక్నీషియన్ పోస్టులు
- భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ లో సీనియర్ అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టులు
- ముంబై – స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో స్పెషల్ క్యాడర్ ఆఫీసర్ పోస్టులు
- న్యూఢిల్లీ – నేషనల్ హైవేస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ లో సీనియర్ మేనేజర్, జనరల్ మేనేజర్ తదితర పోస్టులు
- హైదరాబాద్ – సీఎస్ఐఆర్ నేషనల్ జియోగ్రాఫికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పోస్టులు
- గోరఖ్ పూర్ – హిందుస్థాన్ ఉర్వరక్ రసాయన్ లిమిటెడ్ లో అప్రెంటిస్ పోస్టులు
- ఉడుపి కొచ్చిన్ షిప్ యార్డ్ లిమిటెడ్ లో కమిషనింగ్ ఇంజినీర్ పోస్టులు
- నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాలో జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ తదితర పోస్టులు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

- బీఈఎంఎల్ లిమిటెడ్ లో ఆఫీసర్/అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు
- కోల్ కతా – నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ తదితర పోస్టులు

## ప్రవేశాలు:

- హైదరాబాద్ – సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ లో గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సులలో ప్రవేశాలు

### ఆరోగ్యమిత్ర: డయాబెటిస్ వ్యాధిగ్రస్తులలో కిడ్నీల పరిరక్షణ



దయాబెటిస్ తో బాధపడుతున్న ప్రతీ ముగ్గురిలో ఒకరికి కిడ్నీ సమస్య వచ్చే అవకాశం ఉందని సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డా. శ్రీకాంత్ గుండ్లపల్లి అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో డయాబెటిస్ వ్యాధిగ్రస్తులలో కిడ్నీల పరిరక్షణ – నూతన వైద్య విధానాలు అనే అంశంపై డా. శ్రీకాంత్ మాట్లాడుతూ జెనిటిక్ కారణాలతో డయాబెటిస్ ఉన్న వారిలో కిడ్నీ సమస్య మరింతగా పెరిగే అవకాశముంటుందని పేర్కొన్నారు. కాళ్ళవాపు, యూరిన్ లో నురగ రావడం, రాత్రిపూట పలుమార్లు యూరిన్ కోసం వెళ్ళడం అనేవి కిడ్నీ సమస్యకు ప్రధాన లక్షణాలుగా పేర్కొన్నారు. డయాబెటిక్ సమస్య ఉన్న వారు ప్రతీ సంవత్సరం బిపి, క్రియాటినిన్, యూరిన్ పరీక్షలను చేసుకోవాలని సూచించారు. అయితే కిడ్నీ సమస్యలు ముందుగానే తెలుసుకొని సరైన వైద్య విధానాలను అవలంబించినట్టయితే సమస్యనుండి దూరం కావచ్చని అన్నారు. అలాగే నూతన వైద్య విధానాలను గురించి సమగ్రంగా వివరించారు.

## చరిత్రలో ఈ రోజు డిసెంబర్ 10

- మానవ హక్కుల దినోత్సవం – 1948
- సి. రాజగోపాలాచారి జన్మదినం (ఇండియన్ లాస్ట్ గవర్నర్ జనరల్) – 1878
- ప్రముఖ విద్యావేత్త, ఎయు వ్యవస్థాపకుడు కట్టమంచి రామలింగారెడ్డి జన్మదినం – 1880
- ప్రముఖ స్వీడిష్ రసాయన శాస్త్రవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణం – 1896
- తెలుగు వికీపీడియా స్వేచ్ఛా విజ్ఞాన సర్వస్వం ప్రారంభం – 2003
- యు.ఎస్. అధ్యక్షుడు బరాక్ ఒబామాకు 2009 కొరకు నోబెల్ శాంతి బహుమతిని ఓస్లోలో బహుకరించారు – 2009
- దిలీప్ చిత్రే మరణం (కవి మరియు చిత్ర నిర్మాత) – 2009
- ప్రపుల్లా చకి జన్మదినం (యుగపు మొదటి భారతీయ అమరవీరుడు) – 1888
- కృష్ణా నది పై నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు శంకుస్థాపన జరిగింది – 1955
- దక్షిణ భారత సినిమా నటి సుజాత పుట్టినరోజు - 1952

"ఎదుటి వారిపై అసూయ పడుతున్నామంటే అది మన ఆరోగ్యానికి చేటని గ్రహించాలి" - అబ్రహం లింకన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## చరిత్రలో ఈ రోజు - డిసెంబర్ 11

- యునిసెఫ్ ఏర్పాటు దినం – 1946
- మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ పుట్టినరోజు – 1935
- అంతర్జాతీయ పర్వత దినోత్సవం
- బుర్కినా ఫాసో గణతంత్ర దినోత్సవం
- నాని పాల్ఖివాలా (న్యాయవాది, ఆర్థికవేత్త) మరణం – 2002
- భారతదేశపు మాజీ క్రికెట్ క్రీడాకారుడు సలీం దుర్రానీ పుట్టినరోజు – 1934
- కవి ప్రదీప్ మరణం (1997 లో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, అతను దేశభక్తి గీత రచయిత) – 1998
- కర్ణాటక సంగీత విద్వాంసురాలు, గాయని ఎం.ఎస్. సుబ్బలక్ష్మి మరణం – 2004

### ప్రాథమిక దశలోనే పిల్లల భావోద్వేగాలను అభివృద్ధి చేయాలి: సైకాలజిస్ట్




శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా చాల ముఖ్యమని క్లినికల్ సైకాలజిస్ట్ డా. సి. వెంకట సుబ్బయ్య అన్నారు. మనోమిత్ర కార్యక్రమంలో పిల్లలకు నో చెప్పడం ఎలా? అనే అంశంపై సైకాలజిస్ట్ డా. వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ మానవ శరీరంలో అన్ని రకాల విటమిన్లతో పాటు ఎన్ విటమిన్ ఆవశ్యకత గురించి సమగ్రంగా వివరించారు. పిల్లల మానసిక ఎదుగుదల సరైన క్రమంలో పెంపొందించడానికి, పిల్లల భావోద్వేగాలను నియంత్రించలేకపోవడానికి కారణం విటమిన్ "ఎన్" అంటే నో చెప్పడమేనని అన్నారు. నో చెప్పడంలో అద్భుతమైన మానసిక ఎదుగుదల దాగి ఉందంటారు సైకాలజిస్ట్ వెంకట సుబ్బయ్య. తల్లిదండ్రులు పిల్లల ప్రాథమిక దశలోనే వారి భావోద్వేగాలను అభివృద్ధి చేయాలని అన్నారు. అందులో మానసిక, వ్యక్తిత్వ, సామాజిక ప్రవర్తన, భావోద్వేగ పరిపక్వత, స్వీకరణ అభివృద్ధి అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని అన్నారు.

## చరిత్రలో ఈ రోజు డిసెంబర్ 12

- కెన్యా జాతీయదినోత్సవం – 1963
- ముల్క్ రాజ్ ఆనంద్ (నవలా రచయిత) జన్మదినం – 1905
- సి.పి. బ్రౌన్ (సాహిత్యం) మరణం – 1884
- శరద్ పవార్ (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు) పుట్టినరోజు – 1940
- భారతీయ సినీ కథానాయకుడు రజినీకాంత్ పుట్టినరోజు – 1950
- భారత దేశపు క్రికెట్ క్రీడాకారుడు యువరాజ్ సింగ్ పుట్టినరోజు – 1981

"పూల వాసన గాలి వాలును బట్టి వ్యాపిస్తుంది. మనిషి మంచిదనం మాత్రం నాలుగుదిక్కులకూ వ్యాపిస్తుంది" - చాణక్యుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## చరిత్రలో ఈ రోజు డిసెంబర్ 13

- ఇరాక్ మాజీ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్‌ను అమెరికన్ దళాలు తిక్రిత్ సమీపంలోని అద్వర్ వద్ద బంధించారు – 2003
- సాయుధ ఇస్లామిక్ తీవ్రవాదులు భారత పార్లమెంటు పై దాడి చేసారు – 2001
- సిబ్రామ్ చక్రవర్తి (రచయిత) జన్మదినం – 1903
- తెలుగు సినిమా కథానాయకుడు దగ్గుబాటి వెంకటేష్ పుట్టినరోజు – 1960
- అమెరికా గాయకురాలు, పాటల రచయిత టేలర్ స్విఫ్ట్ జననం – 1989
- దక్షిణ భారత సినిమా నటి లక్ష్మి పుట్టినరోజు - 1952

### రైతుమిత్ర: యాసంగి నూనె గింజ పంటలు - ఎరువుల యాజమాన్యం



మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈసిసిఈ డే నవంబర్ మాసం ఓరియంటేషన్ కార్యక్రమం టి-సాట్ వేదికగా గురువారం జరిగింది. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, విస్తరణ అధికారి బి. కరుణ శ్రీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ బాలల సంరక్షణ, విద్యా దినోత్సవాన్ని 4వ శనివారం జరుపుకోబోతున్నామని అన్నారు. దీని ముఖ్య ఉద్దేశం అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించబడుతున్న ప్రీస్కూల్ కార్యక్రమాలను పిల్లల తల్లిదండ్రులకు, సంరక్షకులకు, కమ్యూనిటీ సభ్యులకు తెలియజెప్పడం అని, నవంబరు నెలలోని ఈసిసిఈ డే నేపథ్యంలో భాగంగా స్పోర్ట్స్ అండ్ డాన్స్ అంశాలను తల్లిదండ్రులకు వివరిస్తున్నామన్నారు. మహిళాభివృద్ధి శాఖ విస్తరణ అధికారి జి. విజయలక్ష్మి మాట్లాడుతూ అక్టోబరు నెలలోని ఈసిసిఈ డే థీమ్ పేరెంట్ అంగన్వాడి టీచర్స్ మీటింగ్ ద్వారా పిల్లలు ఎన్నో అంశాలు నేర్చుకున్నారని పేర్కొన్నారు. రిలయన్స్ ఫౌండేషన్ సభ్యులు సాయి మద్దిరాల నవంబరు మాసం థీమ్ అయిన స్పోర్ట్స్ అండ్ డాన్స్ కార్యక్రమాలను ఏవిధంగా పిల్లలకు, తల్లిదండ్రులకు నేర్పించాలో వివరించారు.

## చరిత్రలో ఈ రోజు డిసెంబర్ 14

- సంజయ్ గాంధీ జన్మదినం (భారత రాజకీయ నాయకుడు మరియు ఇందిరా గాంధీ కుమారుడు) – 1946
- విజయ్ అమృత్‌రాజ్ (టెన్నిస్ ప్లేయర్) పుట్టినరోజు – 1953
- రాజ్ కపూర్ హిందీ సినీ నటుడు పుట్టినరోజు – 1924
- మకినేని బసవపున్నయ (కమ్యూనిస్ట్ నాయకుడు) పుట్టినరోజు – 1914
- అంతర్జాతీయ కోతుల దినోత్సవం

"బాధ మనల్ని బలవంతులను చేస్తుంది, వైఫల్యం విజయానికి కావాల్సిన వివేకాన్ని సమకూర్చుతుంది" - సిసిరో

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

డిశంబర్ 15th Rythumithra

04:00PM – 05:00PM

డిశంబర్ 17th Saagu Chattalu

04:00PM – 05:00PM

డిశంబర్ 18th MANO MITHRA

04:00PM – 05:00PM

డిశంబర్ 19th Aarogya Mithra

04:00PM – 05:00PM

డిశంబర్ 20th Vyavasayam

04:00PM – 05:00PM

డిశంబర్ 21st Spoorthy

11:00AM – 12:00PM




“గెలుపు నీడలాంటిది, వెలుగువైపు మన అడుగులు పడినప్పుడు దానంతట అదే మన వెంట వస్తుంది” - అబ్దుల్ కలాం

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| డిశంబర్ 16th Horticulture 04:00PM – 05:00PM | డిశంబర్ 15 నుంచి డిశంబర్ 21 వరకు TEACHER ELIGIBILITY TEST 2026 |
| డిశంబర్ 15 నుంచి డిశంబర్ 21 వరకు VYAVASAYAM SPECIAL | 05:00AM – 05:30AM 05:30AM – 06:00AM 06:00AM – 06:30AM |
| 05:00AM – 06:00AM | 06:30AM – 07:00AM డిశంబర్ 15 నుంచి డిశంబర్ 21 వరకు |
| డిశంబర్ 15 నుంచి డిశంబర్ 21 వరకు OSMANIA UNIVERSITY | IBPS/RRB 07:00AM – 08:00AM 08:00AM – 09:00AM |
| 08:30AM – 10:00AM డిశంబర్ 15 నుంచి డిశంబర్ 21 వరకు | డిశంబర్ 15 నుంచి డిశంబర్ 20 వరకు SIET 09:30AM - 10:00AM |
| GS FOR ALL COMPETITIVE EXAMS | 10:00AM - 10:30AM 12:00PM - 12:30PM 01:30PM - 02:00PM |
| 12:00PM – 01:00PM 03:00PM – 04:00PM | 02:00PM - 02:30PM 03:00PM - 03:30PM 03:45PM - 04:15PM |
| డిశంబర్ 15 నుంచి డిశంబర్ 21 వరకు CURRENT AFFAIRS | డిశంబర్ 21st AAROGYAMITHRA 11:00AM - 12:00PM |
| 01:30PM – 02:00PM | డిశంబర్ 21st MANOMITHRA 12:00PM – 01:00PM |
| డిశంబర్ 15 నుంచి డిశంబర్ 21 వరకు DR. BRAOU | డిశంబర్ 15 నుంచి డిశంబర్ 21 వరకు DR. BROAU |
| 02:00PM – 03:00PM డిశంబర్ 15 నుంచి డిశంబర్ 21 వరకు | 12:30PM – 01:30PM డిశంబర్ 15 నుంచి డిశంబర్ 21 వరకు |
| TEACHER ELIGIBILITY TEST 2026 | CURRENT AFFAIRS 03:10PM – 03:35PM |
| 05:00PM – 05:30PM 05:30PM – 06:00PM | డిశంబర్ 15 నుంచి డిశంబర్ 21 వరకుGS FOR ALL COMPETITIVE EXAMS |
| 06:00PM – 06:30PM 06:30PM – 07:00PM | 05:00PM - 05:30PM 05:30PM - 06:00PM 09:00PM - 09:30PM |
| డిశంబర్ 15 నుంచి డిశంబర్ 21 వరకు IBPS/RRB | 09:30PM - 10:00PM డిశంబర్ 15 నుంచి డిశంబర్ 21 వరకు OSMANIA |
| 07:00PM – 08:00PM | UNIVERSITY 10:00PM – 11:30PM డిశంబర్ 15th |
| | Spoorthy 07:00PM – 08:00PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork
Follow us on X https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET